



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 05
సంచిక : 02
భాద్రపద పౌర్ణమి
సెప్టెంబర్ 2, 2020

## నేపథ్యం : విశేష ప్రయత్నము
## సద్గురు శ్రీ వెంకయ్య స్వామి వారి ఆరాధన సంచిక

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ స్పీచ్ లో స్వామి కృప పొందే మార్గంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ, శ్రీ స్వామిని మెప్పించే జీవన మార్గాన్ని ఎరుక పరుస్తారు.<br>http://saimastersevatrust.org/Speeches/sir_Warning.mp3 |
|---|---|

**ప్రయత్నాద్యత మానస్తు యోగీ సంశుద్ధ కిల్బిష:**
**అనేక జన్మ సంసిద్ధ స్తతో యాతి పరాంగతిమ్**

శ్రీ వెంకయ్యస్వామి ఆరాధన విశేషాలు: శ్రీ సుబ్బరామయ్య సార్ కి శ్రీ స్వామి వారి ఆరాధన రోజున (24th ఆగష్టు వ తేదీన) భక్తులు సింహాసనం సమర్పించుకున్నారు. ఆరోజే శ్రీ సార్ సన్నిధిలో “బొమ్మల, బాలల వెంకయ్య స్వామి లీలామృతం” పుస్తకాన్ని ఆన్లైన్ రిలీజ్ ను ఆవిష్కరించారు. ఈ 48


పేజీల పుస్తకములో చక్కటి బొమ్మల్తో తెలుగు, ఇంగ్లీష్ లీలా వివరణతో అత్యంత అద్భుతంగా శ్రీ స్వామి జీవితం లీలలు చిత్రికరింప బడ్డాయి.




సింహాసనం మీద సార్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి






బొమ్మలతో స్వామి చరిత్రను 24 ఆగష్టు 2020 న సార్ భక్తులు విడుదల చేశారు

హైదరాబాద్ పొత్తూరి వేంకటేశ్వర రావుకి 23 ఆగస్ట్ రాత్రి కలలో శ్రీ సుబ్బరామయ్య సార్ వేంకటేశ్వర రావుకి రెండు పుస్తకాలు ఇచ్చారు. వాటి గురించి ఇంకా అడుగుదామనుకున్నా సార్ చుట్టూ భక్తులు ఉండటం వలన అడగలేకపోయాడు. తరువాత రోజు బొమ్మల పుస్తకం విడుదల చేసినప్పుడు సార్ ఆ పుస్తకం గురించి చెప్పారా అనిపించింది.


శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి చుట్టూ రేకులు వేయించడానికి నిర్ణయం తీసుకున్న తర్వాత స్వామి ఆరాధన లోపు వెయ్యాలి అంటే కేవలం నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉన్నది. ఆ సమయంలో శివరత్నం నెల్లూరులో పని చేసే వాళ్ళని తీసుకు వచ్చి పని చేయటం స్టార్ట్ చేశారు. ఆ పని చేస్తే అతనికి Mental stress ఎక్కువగా ఉంది. అతను ఆ పని చేయలేను అని అనుకున్నాడు. కానీ సార్ సమాధి మందిరం దగ్గరికి వచ్చిన తర్వాత అతనికి mental stress అంతా పోయి హాయిగా పని చేయగలిగాడు. అంతేకాకుండా పని మొత్తం అయిన తర్వాత శివరత్నంతో అతను ఒక మాట అన్నాడు " సార్ ఇక్కడ ఇంత బాగా పని ఇలా జరుగుతుంది అని నేను మొదట ఊహించలేదు కానీ ఏదో ఒక శక్తి ఇక్కడ అన్ని పనులు చేయిస్తున్నది". **ఆ శక్తి శ్రీ సుబ్బరామయ్య మాస్టారు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసివున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

## సంపాదకీయం :

## విశేష ప్రయత్నం

**ఓం**

శ్రీ మాస్టారు రచనలన్నింటిలోనూ మన లౌకిక సమస్యలకు, మానసిక - ఆధ్యాత్మిక వికాసానికి సద్గురువును, మహాత్ములను ఆశ్రయించటము ఒక్కటే శరణ్యము అని తెలుపుతున్నారు.

సద్గురువు నాశ్రయించటం అంటే ఏమిటి ? సద్గురు లభించాక, తారసపడ్డాక మనం కష్టాలనుండి గట్టెక్కడానికి, కోరికలు తీర్చుకోవడానికి, సంస్కారాల మార్పుకి, బుద్ధివికాసానికి, తృప్తి శాంతితో జీవించడానికి ఏమి చేయాలి ? అనే విషయాలు ఈ సంచికలో స్మరించుకుందాము.

వీటన్నింటికీ శ్రీ మాస్టారూ, శ్రీ సార్ సూచించిన సమాధానం: (సద్గురు కృప కై) **విశేష ప్రయత్నం.**

### కష్టాలలో, కోరికలకు చేయవలసిన విశేష ప్రయత్నం:

కష్టాలలో సద్గురుకృప పొందడానికి మనం చేయవలసిన విశేష ప్రయత్నం ఏమిటి ? అనేది కొన్ని ఉదాహరణలతో ఇక్కడ చర్చించుకుందాము.

అవధూత లీల పుస్తకంలో ఉప్పల వెంకటేష్ గారి భార్య శేషమ్మకి కాలు నొప్పి, వాపు తగ్గించమని శ్రీస్వామివారిని ఇంటి వద్ద నుండి మూడు సం || గా ప్రార్థిస్తూ ఉంటుంది. ఒక స్వప్నంలో శ్రీ స్వామి కనబడితే “స్వామీ, మిమ్ములను స్మరిస్తూనే ఉన్నాను కదా ! బాధ నివారణ చేయండి.” అని అడుగుతారు. శ్రీ స్వామి వారు “మూడు సంవత్సరాల నుంచి ఉన్నదే కదా! నెత్తిమీద బరువా దించడానికి? ఇక్కడే ఉండి నాయనా అంటే సరిపోతుందా?“ అని కష్టాలు తగ్గడానికి చేయవలసినది మహాత్ముల ప్రత్యక్ష లేదా సమాధి దర్శనం, సేవలు అని బోధించారు.

అట్లే నట్టేటి లక్ష్మమ్మ స్వప్నంలో యమకింకరులు భయం నుండి తొలగించమని శ్రీ స్వామి వారిని గొలగమూడి వచ్చి రోజు ఉదయం 5, సాయంత్రం 5 ప్రదక్షిణాలు చేస్తూ, మిగిలిన సమయం కబుర్లతో గడుపుతుండగా 20 రోజులైనా ఏమి ప్రయోజనం ఉండదు. శ్రీ సార్ సలహాపై ఉదయం, సాయంత్రం 108 ప్రదక్షిణలు చేస్తూ మిగిలిన సమయమంతా మాటలు మాని, స్వామి స్మరణతో ప్రార్థించగా మూడు రోజుల్లోనే శ్రీ స్వామివారి కృప అనుభవమై ఆమె భాధ నివారణ అవుతుంది. స్వామి నాశ్రయించాక మనం చేయవలసినదేమిటో ఈ అనుభవంతో తెలుపుతున్నారు.

మరో భక్తురాలు ఒంటినిండా పుండ్లతో శ్రీ స్వామి వారిని ఆశ్రయిస్తే, స్వామి 7 రోజుల్లో నివారణ అవుతుందని ఆశీస్సులు ఇస్తారు. కానీ ఆమె నిర్విరామంగా అత్యంత శ్రమతో, నొప్పి, ఆమె పరిస్థితి లెక్క చేయక, ఒక గోతం నుండి మరో గోతానికి ప్రాకుతూ ప్రదక్షణలు చేయగా, మూడు


రోజుల్లోనే పూర్తిగా నయం చేస్తారు. శ్రీ స్వామివారు ఈ సంఘటన ద్వారా కష్టాలు తీరడానికి, మనం చేయవలసిన విశేష ప్రయత్నం ఎలా ఉండాలో, వారి విశేష కృప ఎలా కలుగుతుందో తెలుపుతున్నారు.


శేషుకృష్ణ కడుపునొప్పితో గొలగమూడి వచ్చి పడుకోగా “ప్రదక్షిణలు చేస్తే కదా తగ్గేది ?” అన్న శ్రీ స్వామి వారి ఆదేశం కూడా ఇదే తెలుపుతుంది. శ్రీ స్వామివారిని కష్టాలు, కోరికలతో ఆశ్రయించాక, **శ్రీ స్వామివారి సమాధి దర్శనం ప్రదక్షిణలతో శారీరక సేవ, స్వవ్యవహారాలతో, కబుర్లతో వ్యర్థం చేయకుండా స్వామి స్మరణతో గడిపే మానసిక సేవ నిర్విరామంగా చేసే ప్రయత్నాన్ని “విశేష ప్రయత్నం”గా మనం గుర్తించాలి.**

అలానే కోరికలతో ఆశ్రయించిన ఎందరికో కూడా స్వామి ప్రసాదించిన అనుభవాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి. ఒక భక్తునికి పాల డైరీలో ఉద్యోగం వచ్చి కూడా ఏదో కోర్ట్ కేసు వల్ల ఏడు సంవత్సరాలుగా joining ఆర్డర్స్ రాలేదు. శ్రీ సార్ సలహా పై స్వామి వారి సమాధి దర్శనం చేసుకొని ఒంటిపూట భోజనంతో, ప్రదక్షిణలు స్వామి స్మరణ లో గడపగా 11 రోజుల్లో వారిని ఉద్యోగంలో join కమ్మని ఇంటికి ఆర్డర్స్ రావటమే చిత్రము. విశేష ప్రయత్నం - స్వామి అనుగ్రహం కలిగించుటకు ఎంత అవసరమో ఈ సంఘటన తెలుపుతుంది.


అట్లే పొత్తూరి వెంకటేశ్వరరావు గారి అన్నయ్య వివాహ విషయం లో శ్రీ సార్ సూచన అనుసరించి ఏడు వారాలు స్వామి దర్శనం చేసుకో మొదలుపెట్టిన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


ఐదు వారాలకే వివాహం కుదురుతుంది. **మహాత్ముల సూచన అనుసరించి చేసే ప్రయత్నం విశేష ప్రయత్నం అని గుర్తించగలం.**


**సంస్కారాల మార్పుకు, తృప్తి-శాంతులతో జీవనానికి అవసరమైన విశేష ప్రయత్నం:**

మన సంస్కారాల మార్పుకు అవసరమైన విశేష ప్రయత్నాన్ని కూడా శ్రీ సార్, మాస్టారు ఆచరించి చూపి, ఆచరించ ప్రోత్సహిస్తున్నారు. మాస్టారు ప్రతి వారం చీరాలస్వామి వారి దర్శనం చేసుకోవడానికి ఎండ, వాన లెక్కచేయకుండా వ్యయ ప్రయాసలకు ఓర్చి స్వామి సన్నిధిలో గడపడం, శ్రీ సార్ మాష్టారు, స్వామి వార్ల సన్నిధిలో ఎన్నో కష్టాలకు ఓర్చి తరచూ గడపడం, **సంస్కారాల మార్పుకి చేయవలసిన విశేష ప్రయత్నం "మహాత్ముల సాంగత్యం, సన్నిధిలో గడపడం వారి సేవ" అని తెలుపుతుంది.** అట్లే శ్రీ సార్ నామస్మరణ వీడకుండా చేస్తూ శ్రీ స్వామి వారి బట్టలు ఉతకడం, కట్టెపుల్లలు సేకరించి ధునికి సమర్పించడం, ఇడ్లీలు సమర్పించడం **గురుసేవగా చేయవలసిన మానసిక ప్రయత్నం తెలుపుతుంది.**


శ్రీ సార్ సమాధి మందిరంలో సేవ చేస్తే మాత్రమే చాలదని, "చెప్పుడు మాటలు విని వచ్చావు, నీవు పోసే జావ వద్దు" అన్న **స్వామి సూచన అనుసరించి, మన అలవాట్లు, సంస్కారాలను అనుక్షణం మార్చుకుంటూ వారి స్మరణతో ఉంటే కానీ మన దృష్ట సంస్కారాలు దగ్ధమై వారి కృప అనుభవించలేమని సత్సంగాలలో మరల మరల చెబుతారు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అట్లానే **తృప్తి, శాంతి అనుభవం కావడానికి చేసే విశేష ప్రయత్నంలో "ధర్మాచరణ, ఇష్టా ఇష్టాలను సద్గురువుకు సమర్పించడం, త్వమేవ మాతాచ పితాత్వమేవ గుర్తింపుతో నడుచుకోవడం, నిరంతరస్మరణ, సద్గురును మెప్పించడం కోసం మనను మనం మలచుకోవడం, శరణాగతితో జీవించడం" శ్రీ సార్ ఆచరించి చూపిన మార్గాలు.**

- సాయి.

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ ఆదినారాయణ

15. 8. 2020 శనివారం రాత్రి శ్రీ వేణుగోపాల్ గారికి మాస్టారు గారు ప్రసాదించిన స్వప్న దర్శనంలో **శ్రీ కసుమూరు మస్తానయ్య స్వామి, శ్రీ సుబ్బరామయ్య సార్ ఒకటే** అని చెప్పిన విషయాన్ని ఇలా తెలుపుతున్నారు:

ఆడియో

వేణుగోపాల్ గారు గొలగమూడిలో ఉన్నారు, తనకు తెలిసిన మిత్రుల ద్వారా శ్రీ భరద్వాజ మాస్టర్ గారు విద్యానగర్ వచ్చి ఉన్నారు అని తెలిసింది. విద్యానగర్ వెళ్లి మాస్టర్ ని దర్శించుకోవాలి అని మనసులో అనుకుంటూ ఉండగానే మాస్టర్ గారు గూడూరు మీదుగా ఒంగోలు వెళ్లిపోయారని తెలిసి "అయ్యో మాస్టర్ గారిని చూచి చాలా కాలం అయ్యింది కదా దర్శించుకోలేక పోయానే" అని చాలా ఆవేదన చెందారు. అలానే స్వప్నంలో రెండు రోజులు గడిచిపోయాయి. తర్వాత మరలా మాస్టర్ గారు విద్యానగర్ వచ్చారని తెలిసింది. గొలగమూడి నుంచి వేణుగోపాల్ గారు మరికొంతమంది సత్సంగ సభ్యులతో (జయమ్మ, జయచంద్రా రెడ్డి గారు)

కలిసి విద్యానగర్ వెళ్లారు. ఆ దంపతులు మాస్టారు గారు ఉండే తపోవనం లోపలికి వెళ్లారు. వీరు మాత్రం బయట చెట్టు కింద మాస్టారు గారు ఇంతకు ముందు నిలబడి ఉన్న ప్రదేశంలో నిలుచుని మాస్టార్ గారికి పాద నమస్కారం చేసుకొని చాలాకాలం అయింది కదా అనుకొని, లోపలికెళ్ళి మాస్టర్ గారికి తనివితీరా పాద నమస్కారం చేసుకొని, కుడి అరికాలి భాగాన్ని ముద్దు పెట్టు కున్నారు.

అంతలో మాస్టర్ గారు **కసుమూరు దర్గా లో ఉన్నది ఎవరు అనుకున్నావు? పి. సుబ్బరామయ్య అని చెప్పి, మహాత్ములను సేవించు అని ఒక కొబ్బరికాయ వీరికి ఇస్తూ దీనిని సమాధికి అర్పించు** అని చెప్పారు. ఆ తర్వాత మాస్టర్ గారి మీద ఇంకా పూర్తిగా విశ్వాసం లేని ఎవరో అపరిచిత వ్యక్తి కూడా అక్కడ కనిపించారు. మాస్టర్ గారు విదేశాల నుండి తిరిగి వచ్చి అందరికీ గిఫ్ట్ లు ఇస్తున్నారు వీరికి రెండు పెన్నులు, రెండు బ్రష్ లు, రెండు స్పూన్లు ఇచ్చారు. ఆ అపరిచిత వ్యక్తికి కూడా రెండు పెన్నులు, రెండు స్పూన్లు ఇచ్చారు. అంతలోనే ఆ వ్యక్తికి మాస్టర్ గారి మీద ఎంతో భక్తిశ్రద్ధలు ఏర్పడ్డాయి.

ఆ సమయంలో లో వేణు గోపాల్ గారికి **శ్రీ సుబ్బరామయ్య సార్ నీ గురువు, వారిని గొప్పగా సేవించుకో అని మాస్టర్ గారు** ఆదేశించారని మనసులో స్ఫురించింది. అదేవిధంగా మాస్టర్ గారు ఇచ్చిన గిఫ్ట్ లు రెండు బ్రష్ లుకు సంకేతం శ్రీ సాయి మాస్టర్ నిలయాన్ని శుభ్రంగా ఉంచమని, రెండు స్పూన్లు అంటే అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వర్తించమని, రెండు పెన్నులకు సంకేతంగా శ్రీ సుబ్బరామయ్య సార్

రాసిన పుస్తకాల ముద్రణ, ప్రచారం కొనసాగించమని మాస్టర్ గారు చెప్పారనే భావన వీరికి కలిగగింది.

పై స్వప్నం ద్వారా సద్గురు శ్రీ సుబ్బరామయ్య సార్ అందరి మహాత్ముల రూపంలో ఉన్నారని మరియు వేణుగోపాల్ గారికి భవిష్యత్తు కర్తవ్యం శ్రీ మాస్టర్ గారు బోధించారనిపిస్తుంది. అంతేగాకుండా ఈ స్వప్నం కసుమూరు మస్తాన్ బాబా లీలలు సేకరించడానికి ప్రేరణగా నిలిచింది.


ఓం నారాయణ - ఆది నారాయణ


శ్రీ శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై

శ్రీ సార్ తమ ఇంటిల్లిపాదినీ కరోనా బారి నుండి రక్షించిన వైనాన్ని సాయి సుబ్రహ్మణ్యం ఇలా పంచుకుంటున్నాడు:


1998 సంవత్సరంలో సాయికి స్వప్నంలో తను శ్రీ భరద్వాజ మాస్టారికి నమస్కరించుకున్నప్పుడు శ్రీ మాస్టారు ఆశీర్వదించారు. అంతలోనే మాస్టారికి వాంతి చేసుకోవలసిన రీతి ఆహార పదార్థాలు నోటిలోకి వచ్చాయి. కానీ అంతలోనే వేరొకరు నమస్కరిస్తుంటే వారిని ఆశీర్వదించినా తర్వాత వెళ్లి ఉమ్మటం జరిగింది. ఆ తర్వాత నాకు అనుకోని రీతి అనారోగ్యమై ఏమి తిన్నా వాంతి అయి పది రోజులు హాస్పిటల్ లో ఉండి తరువాత నుండి హాస్టల్ ఫుడ్ పడటం లేదని మేము(నేను, శివ) వంట మొట్టమొదటిగా మొదలు పెట్టడం జరిగింది. శ్రీ మాస్టారు కలలో ముందే సూచించి ధైర్యాన్ని ప్రసాదించడమే కాక వారి కృపతో కొండతను గోరింతగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

అనుభవింప చేసి, స్వపాకాన్ని కూడా మొదలు పెట్టించి తెలియకనే సంస్కరించారు.

శ్రీ మాస్టారు స్వప్న దర్శనం జూలై 6(2020) తేదీన కలిగినప్పుడు కూడా శ్రీ మాస్టారు నుంచుని ఉండగా వారిని ఎంతో ప్రీతితో నమస్కరించుకున్నాను. వారు తృప్తిగా ఆశీర్వదించడం జరిగి మెలుకువగా వచ్చేటప్పటికీ ఎంతో తృప్తిగా సంతోషంగా ఉంది. అంతకుముందు కొద్ది రోజుల క్రితం జలుబు చేస్తే ఆ ముందు రోజు గొంతు నొప్పి కూడా రావటంతో కొంత ఆందోళనతో పడుకున్నాను. కానీ శ్రీ మాస్టారు దర్శనంతో ఉదయం లేచేటప్పటికి ఏనొప్పి లేదు. కరోనా సీజన్లో ఉన్న గొంతు నొప్పి అంత సులభంగా తీసేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నాను.

సుమారు జూలై 12 (2020) సుమారు నా భార్య (శిరీష) బయటకు వెళ్లి రావటం తోనే తనకు జలుబు చేయటం కొద్దిగా జ్వరం ఉండడంతోపాటు, నీరసం రావటంతో ఇంటిలో మరలా ఆందోళన మొదలైంది. మరో రెండు రోజులకు శిరీషకు కొద్దిగా జలుబు తగ్గుముఖం పడుతుండగా నాకు జలుబు, పడుకున్నప్పుడు వేడి- బాగా చెమటలు పట్టడం, శ్వాస కూడా మామూలుగా కంటే తేడాగా ఉండటంతో మరల కరోనా ఏమో అని అనుమానం కలిగింది. ఈ సమయంలో శ్రీ సార్ ఏ ఏ సంవత్సరంలో ఏమి చేశారో సమీకరించుకొని అందరం కలిసి చేసుకుంటున్నాము.

జులై 19 తేదీన సార్ ధర్మపత్ని అమ్మగారితో ఫోన్ లో మాట్లాడదామని శ్రీ సార్ గురించి కొన్ని అడుగుదామని అనుకున్నాను. కోటేశ్వరరావు గారు కూడా అమ్మగారితో కూడా మాట్లాడాలి అనుకోవడంతో 3 గం || మాట్లాడదామని కోటేశ్వరరావు గారికి చెప్పడానికి

ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు. అమ్మగారు కి 3 గం || కు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు. తర్వాత అమ్మగారు 4 గం || కు ఫోన్ చేశారు. చిత్రంగా నేను అమ్మగారి తో మాట్లాడుతుండగానే కోటేశ్వరరావు గారు నాకు ఫోన్ చేశారు. వారిని కూడా అమ్మగారి ఫోన్ కు కలపడం జరిగింది. వారికి ఏదో కష్ట నివారణ ఉపాయం చెబుతూ ఆ స్వామికి మ్రొక్కుకోమని చెప్పారు. తర్వాత నేను కొద్దిగా జ్వరం వచ్చినట్టు ఉంది అని చెబితే డాక్టర్ గారికి చూపించు కొన్నావా అని అడిగారు. నేను హోమియో డాక్టర్ ఇచ్చినవి వాడుతున్నాను అని చెప్పాను.

కానీ తర్వాత జూలై 26 తారీకున శ్వాసలో తేడా రావటంతో నాకు అమ్మ గారు మ్రొక్కుకోమని చెప్పినది నాకు కూడా సందేశం అనిపించింది. స్వామికి, సార్ కు ప్రదక్షణలు, కొబ్బరికాయ మ్రొక్కుకున్నాను. జలుబు భారం, శ్వాస కొద్దిగా ఇబ్బంది, నీరసము మొ || లక్షణాలు ఉండటంతో ఆరోజు తెలిసిన వారి వద్ద తెచ్చుకొని Oxometer తో టెస్ట్ చేస్తే తే ఇంట్లో అందరికీ 95% పైగా దగ్గరగా ఉండగా, నాకు మాత్రం 84% ఉంది. నా శ్వాస కూడా కొంత ఇబ్బందిగా ఉండటంతో ఆరోజు రాత్రి ఇన్స్టిట్యూట్ డాక్టర్ గారికి ఫోన్ చేస్తే రేపు చెక్ చేయించుకోమన్నారు. ఆ రోజు రాత్రి పడుకునే సమయంలో శ్రీ సార్ ను స్మరించుకుంటూ పడుకోవటం జరిగింది. శ్రీ సార్ తో గొలగమూడిలో ఉన్నప్పుడు శ్రీ సార్ తో మంచం పక్కన క్రింద పడుకున్న సన్నివేశం ఆరోజు రాత్రి స్పృహలో ఉన్నంతవరకూ దృశ్యరూపంగా మెదులుతూ ఉండే అనుభూతి ని శ్రీ సార్ కృప చూపారు. శ్రీ సార్ కృప వల్ల శ్రీ సార్ ప్రక్కన పడుకున్నట్లే రాత్రంతా అనిపించింది. శ్రీ సార్ భౌతికంగా ఉన్నప్పుడు ఒకసారి శ్రీ సార్ తో 'నేను పడుకోగానే నిద్ర

రాదు, టీవీ మొదలైన ఉంటే అస్సలు రాదు. మీకు ఎలా నిద్ర వస్తుంది సార్' అంటే "పడుకొని సమాధి మందిరం లో శ్రీ స్వామి వారిని గాని, స్వామి భౌతికమైన రూపాన్ని గానీ చూస్తూ ఉంటే అలానే హాయిగా నిద్రలో జారుకుంటాను" అన్నది గుర్తుకు రావటమే కాక, అట్టి అనుభూతిని ఇచ్చిన శ్రీ సార్ కు శతకోటి కృతజ్ఞతాభివందనాలు. ఆ రోజు రాత్రి నిద్రలో కొద్ది వేడి ఉన్నట్లు, వైరస్ తో కూడిన జలుబు భారం అనిపించినా మరరోజు లేచే సమయానికి శ్వాస ఆడటం క్రమబద్ధమైనదని అనిపించింది. అలా శ్రీ సార్ నాకు కరోనా టెస్ట్ కు ముందే స్వస్తత చేకూర్చిన కరుణామయులు, సర్వ సమర్థులు.

ఆరోజు వస్తానన్న డాక్టర్ కు ఫోన్ చేసి 'ఈ రోజు శ్వాస బాగుగానే ఉంది. చెకప్ చేయించుకోవటానికి రమ్మంటారా?' అని అడిగితే 'ఎందుకైనా మంచిది. ఒకసారి మామూలు చెకప్ చేయించు కొనుటకు రమ్మన్నారు'. వెళ్లిన తర్వాత మాస్క్ తీయకుండానే ఆక్సిజన్ లెవెల్ చెక్ చేస్తే 100 % చూపింది. డాక్టర్ గారు ఆశ్చర్యంగా "మాస్క్ తో జనరల్ గా 95 % వరకు ఉంటుంది. మీకు మాస్క్ తోనే 100% ఉంది. ఏమి ఆలోచించనవసరం లేదని జలుబుకు కూడా ఏ మందూ ఇవ్వలేదు. మీరు ఆవిరి పడుతూ ఉండడం చాలు అన్నారు. జలుబు ఇంకా కొద్ది రోజులు ఉన్నా, శ్వాస ఇబ్బంది మరలా రాలేదు. శ్రీ సార్ ఇలా వారి సన్నిధి ప్రసాదించి శ్వాస క్రమబద్ధం చేశారు. కరోనా తీవ్రతను ఒక్క రోజులో అతి సులభంగా తొలగించారు.

తరువాత రెండు రోజులకు జలుబు కూడా తగ్గింది. కానీ విపరీతమైన నీరసంగా ఉండేది. ఈ మధ్యలో పిల్లలకు కూడా జలుబు చేయటం, వారి

ముఖం పీకుపోవటం, వారికి ఊరికే చికాకు, బాధ కలగటం జరిగింది. కానీ వారికీ ఏమి ఇబ్బంది చేయక, ఈ లక్షణాలు త్వరలోనే తగ్గుముఖం పట్టనారంభించాయి. ఆగస్ట్ 3 వ తారీఖుకు అంతా సర్దుకుంటోంది, అనుకుంటుండగా శిరీషకు విపరీతమైన నీరసం, రుచి (టేస్ట్), వాసన తెలియకపోవటం ఉండటంతో మరల ఇన్స్టిట్యూట్ డాక్టర్ వద్దకు వెళ్ళాము. ఇన్స్టిట్యూట్ డాక్టరు ఐరన్, విటమిన్ మందులు ఇచ్చినా, శిరిషకు ముందు రోజు రాత్రి వాంతి అయి నిద్ర లేకపోవటంతో మరింత భయం అనిపించటంతో, మరో డాక్టర్ వద్దకు కూడా వెల్లడం జరిగింది. ఆ డాక్టర్ కూడా మినరల్ టాబ్లెట్స్, అన్నం సహించునట్లు మందులు ఇచ్చారు.

మరురోజు ఉదయానికి విపరీతమైన నీరసంతో ఉండటంతో తనకు మరల భయంకలిగి ఏమి చేయాలి? అని ఇంట్లో తర్జన భర్జన పుడుతున్నాము. నాకు రాత్రి జ్వరం వచ్చినట్లు అనిపించడంతో మరల నాకు తిరగ పెట్టిందేమో. ఇప్పుడు ఇద్దరికీ వస్తే పిల్లల సంగతి ఏమిటి? ఇద్దరం పడిపోతే పిల్లలకు అన్నం మొ || అన్ని ఎలా చేయాలి. నేను యజమానిగా ఏమి చేయాలో తోచని పరిస్థితి. శిరిషను నీరసానికి, మరి దేనికి ఎక్కువ భయపడవద్దని, డిస్టెన్స్ పాటిస్తూ రెస్ట్ తీసుకోమని చెప్పి నేను నీరసంతో నడుం వాల్చాను. పడుకుని శ్రీ సార్ ను స్మరించినంతలో శ్రీ సార్ ఇదివరకు “ఈ ఇంటికి యజమానిని నేనే” అని మా ఇంటి పూజా మందిరంలో ఆశీస్సులు ఇచ్చిన స్వప్న సందేశం హృదయగతం అయ్యేలా స్పురణకు తెప్పించారు. ఇంటికి శ్రీ సార్ యజమాని అయితే ఇంట్లో అందరి భాద్యత, నా భాద్యత తో సహా శ్రీ సార్ వహిస్తున్నారని కదా. ఎప్పుడు ఏమి చేయలో, చేయించాలో శ్రీ సార్ భాద్యత కదా? మరి నేను ఎందుకు చింతిస్తున్నాను?

ఏ పరిస్తితి వచ్చినా ఇంటికి యజమాని సార్ అయినప్పుడు అవసరమైనది వారే చేయిస్తారు. నా వ్యామోహాలను తొలగించే భాధ్యతతో సహా అని స్ఫురింప చేసేటప్పటికి మానసిక బాధ, అలజడి అంతా తీసేసారు. ఆ కల, ఈ ఇంటికి యజమాని ఆయనే అంటే వారు భాధ్యత వహిస్తున్నారు అని గుర్తుచేసి వెంటనే మనసు తృప్తి పడేలా చేశారు. నీరసం పోకున్నా, ఏమి చేయాలి అన్నప్పుడు సార్ సొల్యూషన్ దొరికేటట్లు చేస్తారు అనిపించింది. సార్ స్మరణలో ఉంటే సకాలంలో చేసేది, చేయించేది శ్రీ సార్ అనేది మరోసారి హృదయగతం చేసారు ఆ కరుణామయులు, సర్వ ప్రేరణాధికారి.

మరో విశేషమేమంటే ఆ రోజు (ఆగష్టు 5) తెల్లవారుజామున శ్రీ దర్గాస్వామివారు స్వప్న దర్శనమిచ్చారు. స్వప్నంలో వారి పాద నమస్కారం చేసుకోవాలని అనుకుంటే స్వామి దండం పెట్టుకోమని అన్నారు. వారి పాదాలు తాకితే బాగుండును అనుకుంటే వారి పాదాలు నా తలకు తాకించేలా కదిపారు. నాకు తాకించి వారి దివ్య స్పర్శ భాగ్యం ప్రసాదించారు. మరు రోజు నుండే అందరి అస్వస్థత తగ్గు ముఖం పట్టి నా భార్యకు (శిరీష), పిల్లలకు నాకూ కూడా మామూలు అయింది. ఈ రీతి శ్రీ మాస్టారు, శ్రీ వెంకయ్య స్వామి, శ్రీ సార్, శ్రీ దర్గాస్వామి అన్ని గురు రూపాలలో శ్రీ సాయి నాధుడు ఇంట్లో అందరికీ ఎంతటి అనారోగ్యమైన అవలీలగా గట్టెక్కించి వారి కృపను, అద్భుత స్వప్న దర్శనాలతో, వారి సామర్థ్యాన్ని మరొకసారి ఎరుక పరిచారు. ఇన్ని గురురూపాల కృప ను ప్రసాదించిన, సంస్కరిస్తునే కంటికి రెప్పలా కాపాడుతున్న శ్రీ సార్ కు హృదయపూర్వకంగా నమస్కరిస్తూ

--సాయి

**భగవంతునికి ఇష్టమైన మనస్సు, కాలము అర్పించేటట్లు శిక్షణ శ్రీ సార్ఎలా ఇచ్చారో సునీత ఇలా పంచుకుంటోంది.**

సునీత ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల కల్లా శ్రీ వెంకయ్య స్వామి వారి సమాధి మందిరం దగ్గరికి వెళ్ళి ప్రదక్షిణలు చేసేది. సరిగ్గా సమయానికి స్వామి దగ్గరకి వెళ్ళటమే ప్రధానం. ఉదయం నాలుగు గంటలకు స్వామి దగ్గరికి వెళ్లడానికి ఒక్కొక్కసారి దంతధావనం చేయటానికి వీలు లేనప్పుడు సాయి మాస్టర్ నిలయం నుండి బయలు దేరే ముందర అక్కడ వేప పుల్ల తీసుకుని దంత ధావనం చేసుకుంటూ మందిరం ముందర ఉన్న కుళాయి దగ్గర శుభ్రం చేసుకొని స్వామి దర్శనానికి వెళ్ళేది. సార్ కి కరెక్ట్ టైంకి మందిరంలోకి వెళ్ళటం ముఖ్యంగా ఉండేది అంతేగానీ  స్నానం చేసావా లేదా అనేది అసలు లెక్కలోకి తీసుకునే వారు కాదు.


**నగేష్, హైమావతి అనే భక్తులు ఇలా చెప్తున్నారు**


'ఏ పనైనా అవ్వకపోయినా భగవంతునికి సమయం ఇవ్వటం అనేది తప్పకుండా జరుగుతుంది అది కేవలం సుబ్బరామయ్య సార్ కృప'.

**వేణుగోపాల్ గారు ఇలా చెబుతున్నారు**


'మమ్మల్ని అందర్నీ కూడా కన్స్ట్రక్షన్ వర్క్ లో సారు ఇన్వాల్వ్ చేసేవారు. అందరికీ ఒకటే అభిప్రాయము. అంత పని చేసినా ఏ ఒక్కరూ కూడా అలసిపోయే వారు కాదు. అదంతా సార్ తమ శక్తి పాతము చేత ఆ పనులను చేయించి, అక్కడ పనిచేసిన వారికి సర్వ శుభములు కలిగిస్తున్నారు. మహాత్ముల సన్నిధికి వెళ్ళినప్పుడు వారు తమ శక్తి పాతము చేత ఎవరికి కావలసింది వారికి అనుగ్రహిస్తారు. మనందరినీ నీ సుబ్బరామయ్య సారు ఎన్నో నెపాల మీద గొలగమూడి రప్పించారు. అందరి చేత కర్మ క్షాళన చేయించారు. ప్రదక్షిణలు చేయించేవారు, కన్స్ట్రక్షన్ వర్క్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

లో ఇన్వాల్వ్ చేసేవారు, ఎవరికైతే ఏ పని అయితే ఇష్టం లేదో ఆ పనే చేయించేవారు. అలా చేయించి మనందరినీ ఆయన దగ్గరే ఉంచుకున్నారు'.

మదన్ కుమార్ పిల్లవాడికి మార్చి 2020 లో జలుబు దగ్గు గా ఉండేది. కనీసం మూడు నెలల నుంచి ఇబ్బంది పడేవాడు. ఆ సమయంలో కరోనా అని చెప్పి డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్లి పరీక్షించడానికి భయపడ్డారు. ఎప్పుడైతే ప్రతిరోజూ 8:30 గంటలకు సత్సంగం స్టార్ట్ అయిందో ఆ తర్వాత మూడు రోజుల కల్లా మదన్ కుమార్ పిల్లవాడికి జలుబు, దగ్గు తగ్గిపోయాయి

**ధర్మాచారణ : చుక్కాని, దారా నాగేశ్వర రావు గారు, దమ్మపేట**

ఆధ్యాత్మికకి ధర్మాచరణ చాలా ముఖ్యము. సార్ గారు నా చేత ఆచరింప చేయటం వలన సార్ దగ్గరికి రాకముందు, వచ్చిన తర్వాత జీవితానికి ఎంతో మార్పు ఉన్నది. నా దగ్గర డబ్బు ఉంటే సామాన్యంగా దాన్ని ఎలా ఎక్కువ చేసుకోవాలి అని ఆలోచిస్తూ వడ్డీలకు తిప్పటం జరిగేది. అలాంటిది సార్ గారు "బ్యాంకులో వేసుకుంటే అది నలుగురికి ఉపయోగపడుతుంది. అది ఎంతో పుణ్యం. అంతేగాని వడ్డీలకు తిప్పకూడదు" అని చెప్పారు. సార్ గారి మాట, ఆ సంకల్పబలం వలన వెంబడే నాలో మార్పు వచ్చి ఇంకా ఎన్నడూ అలా చేయలేదు. నేనే కాకుండా మా పిల్లలకి అలాంటి ఆలోచనలు రాలేదు. అంతేకాకుండా మా అల్లుడు గారు వారికి సంబంధించిన బంధువులకు కావాల్సిన ఆర్థిక సాయం చేస్తే, వారు కొన్నాళ్ళ తరువాత 20 వేల రూపాయలు తిరిగి ఇచ్చారు. మా అల్లుడు గారు ఆ 20వేల

రూపాయలు వెనుకకు ఇచ్చి వేస్తూ 'నేను మీకు మీకు ఆర్థిక ఇబ్బంది ఉంది కాబట్టి ఇచ్చాను అంతేగానీ ఒడ్డీకి ఇవ్వలేదు' అని చెప్పారు.

**కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. గొలగమూడి కి వచ్చినప్పుడు ప్రదక్షిణలు చేయండి. తడిగుడ్డతో ప్రదక్షిణలు చేయండి** అని సార్ చెప్పేవారు. ఆయన యొక్క సంకల్పం వలన అప్పటి నుంచి ఇప్పటికి కూడా ఏ ఇబ్బంది రాలేదు. అంతేకాకుండా ఎంతటి వర్షం వచ్చినా ప్రదక్షిణలు చేయాలి అనే ఉత్సాహం సార్ గారి సంకల్పం వలన మాత్రమే అది సాధ్యం అవుతున్నది.

**నెల నెలా గొలగమూడి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటే చాలా మంచిది** అని ఒకసారి సార్  చెప్పారు. అప్పటి నుండి ప్రతి నెల స్వామి దర్శనానికి వెళ్లడం జరుగుతోంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా అవన్నీ కూడా స్వామి దయ వలన ఆ ఇబ్బందులన్నీ ప్రక్కకు జరుగుతున్నాయి. ఒకసారి కాలు విరిగింది. కట్టు కట్టించుకున్నాను. ఆరాధనకు రావటానికి రిజర్వేషన్లు లేకుండా రైల్లో ప్రయాణం చేస్తూ గొలగమూడి స్వామి దర్శనానికి వచ్చాను. సార్ గారు స్వామి ప్రేరణ వల్ల వచ్చారు.  అందువల్ల మీకు ఇబ్బంది జరగదు. మీకు ఏం చేయాలని చూస్తే అది చేయండి అని చెప్పారు. అప్పుడు స్వామికి ఎప్పుడు చేసే పొర్లుదండాలు కూడా పెట్టాను. ఏ ఇబ్బందీ కలగలేదు.  ఇది కేవలము సుబ్బరామయ్య సారుగారు ప్రోత్సహించి ధైర్యం చెప్పి చేయించటం వల్ల మాత్రమే జరుగుతోంది.  అంతా ఆయన దయ.

సార్ గారు చెప్పినది: **మనము అధర్మంగా సంపాదించినది  నలుగురికి ఇస్తే మనం చేసిన కర్మలో వారు కూడా భాగమవుతారు.  ఆస్తులు ఎలా ఇస్తామో అలానే కర్మలు కూడా వస్తాయి. అందువలన చాలా జాగ్రత్తగా ఉండాలి** అని చెప్పారు కలగలేదు. నేను ఇతరులకు ఉపయోగపడుతూ ఉంటాను,

వీలైనంత ఎవరికైనా సహాయం చేయడం వల్ల స్వామి నా తప్పులు ఉన్నా కూడా నన్ను మంచి మార్గంలో పెట్టారు అని సార్ బ్రహ్మం గారి మఠం దగ్గర సత్సంగంలో చెప్పారు.

స్వామి మందిరంలో ప్రదక్షిణలు చేసి వచ్చిన తర్వాత సాయి మాస్టర్ నిలయంలో ఉంది ఏదైనా ఊసుపోని కబుర్లు చెప్తూ ఉంటే సార్ వచ్చి ఎంతో పరుషంగా మాట్లాడుతూ **"మీరు ఎందుకు ఇక్కడికి వచ్చింది. మీరు ఇంకా కొత్తగా కర్మ తెచ్చుకోవటానికి కాదు కదా"** అని చెప్పి గొలగమూడిలో కాలాన్ని సద్వినియోగం అయ్యేటట్లు చేసేవారు.

ఒకసారి వెంకయ్య స్వామి కలలో "అందరూ చెప్పే వాళ్ళు చేసే వాళ్ళు లేరయ్యా" అని చెప్పినప్పుడు ఆ విషయం సార్ గారికి చెప్పాను. వారు అవును ఎవరూ కూడా స్వామి చెప్పిన వెంబడే క్షుణ్ణంగా చేయలేరు. మనం ప్రయత్నం చేస్తూ ఉంటే తప్పులు జరుగుతాయి కానీ స్వామే మన చేత చేయిస్తారు అని అన్నారు

ఒంటిపూట బడులు అని పొద్దున పూట స్వామి కి ఇచ్చిన టైం కి రెండు నిమిషాలు ముందుగా వెళ్ళిపోతుంటే స్వామి ఒకరోజు రాత్రి కలలో రెండు నిమిషాలు సూచించారు ఆ విషయం సార్ కి చెబితే సార్ "స్వామి కి ఇచ్చిన సమయం చేస్తూ ఉంటే ఎనలేని సంపద వస్తుంది. అనంత కరుణామయుడు యొక్క కృప కలగాలి అంటే ఆయనకు ఏది ఇస్తామని చెప్పామో దాన్ని నిరంతరము ఇవ్వటానికి ప్రయత్నం చేస్తూ ఉంటే ఆ భగవంతుడు ఎనలేని సంపదను ఇస్తాడు" అని చెప్పారు. ఇదంతా చేస్తున్నది కేవలము సుబ్బరామయ్య గారి యొక్క సూచన ప్రకారం సంకల్ప ప్రకారము జరుగుతున్నాయి అంతేగాని నేనే చేస్తున్నాను అని అనుకోవటం అహంకారమే అవుతుంది.

ఆరాధనప్పుడు గొలగమూడి లో ఒకరోజు స్వామి యొక్క భిక్ష దొరకదు. అలాంటప్పుడు ఏ మాత్రం నీరసంగానీ అలసట ఉండదు అది కేవలం సార్ గారు నియమం పెట్టి ఆచరింప చేయిస్తున్నారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

05-01-2000 సాయి శివకి: ప్రయత్నం-ఫలితం, విద్యుక్త ధర్మం, సత్యం


గొలగమూడి,
05-01-2000


చిరంజీవి శివగారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలేనని ప్రార్ధన.

నేను శ్రీ నాంపల్లిబాబా గారిని దర్శించి శ్రీ ఆనంద వెంకటేశ్వర్లును కలుసుకునేందుకు వచ్చిన వాళ్ళందరిని అలా అడిగాను. అంతేగానీ అందులో నాకొక భావం అంటూ ఏమీ అప్పుడు నాకు కలుగలేదు. శ్రీ వెంకటేశ్వర్లు గారిని కలుసుకునేందుకు శ్రీ నాంపల్లిబాబాగారే నా చేత అలా అడిగించారు. ఆయన విశ్వ చైతన్యం గనుక నాలో అలాంటి ప్రేరణ పెట్టి అడిగించి మన పని నెరవేర్చారు. అలా అడిగేటప్పుడు నీవు వ్రాసిన విషయాలేవీ నాకు గుర్తు రాలేదు.


**అన్ని వేళలా దైవం మీదనే ఆధారపడాలి. దైవం మీద సంపూర్ణంగా ఆధారపడి మన ప్రయత్నం మనం చేయాలి. ఫలితం అనుకూలమైతే పొంగక ప్రతికూలమైతే క్రుంగక ప్రయత్నించవలసిన మన కర్మ నివారణ అయిందని తలచి సంతోషంగా సాగాలి.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

మనం స్వయంగా సంపాదించగలిగినంత వరకు మన తండ్రి గారి కష్టార్జితం మనదే అవుతుంది. తండ్రిగారిది కదా మనం ధర్మం చేయరాదు అనే భావం రానివ్వకూడదు. అట్లా అని విచక్షణ లేకుండా పావలా ధర్మం చేయవలసిన చోట 1 రూపాయి ఇవ్వడం తగదు. ఆకలైన వానికి డబ్బు ఇవ్వకుండా అన్నం పెట్టించు వీలయితే. ఆ విధంగా సాయికే పెట్టినట్లు తలంచు. ప్రొఫెషనల్ బెగ్గర్స్ ను పట్టించుకోనక్కరలేదు.

**విద్యుక్త ధర్మం అంటే ఎవరికీ ఏ పని భగవంతుడు ఇచ్చాడో అది సక్రమంగా శక్తినంతా వినియోగించి చేయడం**. **చదువుకోమని పంపితే** వీధులలో అన్యాయాలు జరుగుతున్నాయని రౌడీలతో తిరగడం. **త్రోవన పొయ్యేదానిని నెత్తి మీదకు తెచ్చుకోకుండా కాకదృష్టి, బకధ్యానం, జీర్ణవస్త్రం మితహారిగా ఉండడం**. కాకికి ఒక కన్నే కనిపిస్తుంది. అలా విద్యార్థికి తన చదువే ధ్యాస కావాలి. కొంగ-బకము, చేపను పట్టుకొనుటకు కొంగ ఒంటి కాలిపై నీటిలో కూర్చుంటుంది. చేపను పట్టడమొకటే దాని ధ్యాస - వస్త్రాల గురించి గుర్తే రాకూడదు- మాచింగ్ వగైరా. ఆహారం కూడా నాలాగా అమితంగా తినకూడదు. నేను M.A. పరీక్ష రాస్తూ హోటలు వారికి డబ్బు ఇస్తాము కదా అని ఫుల్ గా భోంచేసేవాడిని తిరుపతిలో. చివరకు ఫెయిల్ అయ్యాను. నా కూతురు బ్యాంకు టెస్టుకు తయారవుతుంటే ఆమె ఆహారపు అలవాట్లు చూచి నాకే సిగ్గేసింది. నేను కూడా అలా తిని ఉంటే M.A. పాస్ అయ్యే వాణ్ణి గదా అనిపించింది. మితాహారం అన్నారు గానీ, నిరాహారం అనలేదని గుర్తించు. బాబా దగ్గర పూజ చేశాక ఏమని దండం పెట్టాలో నాకు తెలియదు. **కానీ నేను మాత్రం చిన్నప్పటి నుండి ఇప్పటి వరకు ఒకటే దండం పెడుతుంటాను. నన్ను మనిషిగా పుట్టించావు. ఏమి చేయాలో తెలియదు. నా ద్వారా నీ సంకల్పమేమిటో నెరవేర్చుకో నేను నీ సంకల్పం నేరవేర్చేటట్లు నన్ను అనుక్షణం నడిపించు అని మాత్రం ప్రార్ధిస్తుంటాను**.

**సాయినాధుని చరిత్ర పారాయణ చేశాక అంటే వారు చెప్పినవి ఆచరిస్తుంటే సత్వం పెరుగుతుంటుంది. అన్నం తినేటప్పుడు తప్పక నామస్మరణ చేయి. పడుకునే ముందు నామస్మరణ, నిద్ర లేస్తూనే నామస్మరణ ఇలా చేస్తూ పోతే సాయియే మనలను గమ్యం చేరుస్తారు.**

అష్టవిధ బ్రహ్మచర్యం అంటే (1) పురుషులు స్త్రీలను గానీ వారి చిత్రపటములను గాని చూడరాదు. లక్ష్మణస్వామికి సీతాదేవి నగలు చూపించి ఇవి సీతవేనా అని అడిగితే నేనెప్పుడూ ఆమె పాదాలకు మ్రొక్కేవాడిని గనుక ఈ కాలి అందెలు అమెవే. మిగిలిన నగల విషయం తెలియదు అన్నాడుట. మరి ఇప్పుడు సినిమా యుగంలో సాధ్యమా? ఏమో? ఎవరికీ వారే నిర్ణయించుకోవాలి. ఇట్లే స్త్రీలు కూడా. (2) స్త్రీలతో సంభాషించరాదు (3) శారీరిక సంబంధం ఉండరాదు. (4) అలాంటి దాన్ని మానసికంగా కోరరాదు. (5) అలాంటి విషయాలు కంటితో చూడరాదు. (6) చెవులతో వినరాదు (7) ఇతరులు అలా చేసేటప్పుడు చూడరాదు (8) అలాంటి సంభాషణలు వినరాదు.

ఇవన్నీ ఈ సినిమా రోజులలో సాధ్యమా? **ఆచరించే వారికి సాధ్యమేమో**.

నీవు చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తు గల్గి పదిమందికి నీడనిచ్చేవాడివిగా తయారయ్యేటట్లు చేయమని సాయిని ప్రార్తిస్తూ,

మీ

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## గొర్తి రవికి: మితాహారం చేయటం, అసూయాది దుర్గుణాల నుండి బయట పడే ప్రయత్నానికి  సూచనలు

Dear Ravi,

నీ పేరు G.V.R.M.S.Subrahmanyam అయితే రవి అని ఎందుకు పిలుస్తున్నారు? కవరు పై అడ్రసు చూచి ఎవరు క్రొత్తవారనుకున్నాను.

శ్రీ స్వామి వారి చరిత్రలో what do you mean by negligence of duty? అని శ్రీ స్వామివారు ఒకరిని మందలిస్తారు. అది మనందరికీ మందలింపే. **మన duty చదువు. దానిని పాడు చేసేవే ఈ చాపల్యాలు. విద్యార్థి లక్షణాలు మరలా గుర్తు తెచ్చుకో.**

**మితాహారం;  జీర్ణవస్త్రం; కాకదృష్టి; బకధ్యానం**

**మితాహారమంటే భగవద్గీతలో యుక్తాహార విహారస్య అన్నారు. బిసికెట్లు, టీలు ఎలాగంటే అలా తిని, త్రాగితే ఇంద్రియములలో చరించిన వాళ్ళమయి మన బుద్ధి హరించబడుతుంది. బుద్ధి హరించాక మనం మన duty (చదువు) neglect చేస్తాము. చదివినట్లే ఉంటాము. చదువుతాము. కానీ నిష్ప్రయోజనమై పోయి నూటికి నూరు మార్కుల నుండి 40 మార్కులకు దిగజారుతాము.** ఎవరికి వారే బుద్ధి తెచ్చుకుని ఇంద్రియ నిగ్రహము, చాపల్యములు చంపుకోవడము చేయాలి గాని శ్రీ స్వామివారు ఏమి చేస్తారు. ఏమీ చేయరు. **నరసమ్మ, వక్కెమ్మ, రోసిరెడ్డికి చేశారే అంటే వారి త్యాగము, పట్టుదల వైరాగ్యము మనకున్నాయా? వారిది ఎన్నో జన్మల సాధనో గదా. మనం కూడా  ఈ జన్మలో వైరాగ్యము, చపల్యములు నిగ్రహించుట మొ|| సుగుణములు అలవరచుకోకుంటే ఏ భగవంతుడు మనలను రక్షించరు**. వక్కెమ్మ, నరసమ్మల వంటి త్యాగముందా మనకు?

ఇతరుల గొప్పకు సంతోషించాలి. మనకు అది లేదే అని బాధపడకూడదు. **అసూయాది దుర్గుణాల నుండి విడిబడే తీవ్ర ప్రయత్నం చేయాలి. అలాంటి భావాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. Each is great in its own place అన్నారు. భగవంతుడు మనలను ఏ విధంగా ఉంచితే అలా సంతోషంగా మన డ్యూటీ అంతా వారి సేవేనని ఆత్మ పూర్వకంగా విశ్వసిస్తే అలా చేస్తే అన్నీ వారే చూచుకుంటారు. ప్రెసిడెంట్ of ఇండియా – పాకీ పనివాడు ఇద్దరూ ఒక్కటే.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

13-09-2002 న: దృష్టి లోపం –సంస్కరణ

గొలగమూడి
13-09-2002

Dear Sir,

నీ లెటర్ చేరింది. నీ బాధ అర్థమైంది. **మన ప్రయత్నం లేకుండా శ్రీ స్వామి వారు ఏమీ చేయలేరు. స్త్రీల వక్షోజాలు ఎంతో పవిత్రమైనవి. మనం చంటి పిల్లలుగా ఉన్నప్పుడు మన తల్లులు మనకు ప్రాణాధారమైన పాలు ఇచ్చి మనలను ఇంత వారిని చేసిన సాధనాలు. వాటిని కామదృష్టి తో చూడకూడదు. అవి చిన్నపిల్లలకు భగవంతుడు ఏర్పాటు చేసిన ప్రాణాధారమైన పాలిండ్లు.** ఒక్క బిడ్డ పుట్టకముందే కొందరికి జారిపోయి ఫ్లాట్ గా ఉంటాయి. అవి తోలు సంచులు. ఇప్పుడు shape జాకెట్లు వేసుకుని, ఆ సంచులలో కుక్కి వక్షోజాలు అందంగా ఉన్నట్లు చూపుతారు.

ఈ గ్రుడ్డి ప్రపంచం గుడ్డ సంచుల వలన అవి అలా కనబడుతున్నాయని ఎరుగక కంటితో చూస్తారు. చిన్నారి పాపలకు

ప్రాణాధారమైనవాటిని మనం కంటితో చూడరాదు. మన తల్లి, మన అక్క చెల్లెండ్రు అందరూ బిడ్డలను సాకేందుకు అవి కలిగి ఉన్నారు. వాటిని కామ దృష్ఠితో చూడడం గొప్ప పాపం. అక్కడ ఏమీ లేదు. తోలు సంచులు తప్ప. ఎందరో ముసలమ్మలకు వ్రేలాడుతుండేవే కదా. వారికి సరైన దుస్తులు లేక అలా కనిపించేలాగా ఉన్నాయి. వీళ్ళకు మంచి గుడ్డలు ఉండబట్టి మన దృష్టి మరల్చేందుకు అందం పేరుతో shape జాకెట్లు తగిలిస్తున్నారు.

ఏది ఏమైనా ఆ స్త్రీల గుణగణాలు ముఖ్యంకానీ బాహ్యామైన అంగములు వాటి సౌందర్యము పట్టించుకోవడం అవివేకం. పాపము కూడా. అవి మనవారికి లేవా? ఇతరులు వారిని ఆ దృష్టితో చూస్తే మనకెలా ఉంటుందో ఆలోచించు.

మీ sister గారిని తన జీవితం దేవుని చేతిలోకి తీసుకొని నడిపించమని తీవ్రంగా పారాయణ చేయమను. నియమాలు పాటించమను. అంతేకాని పెండ్లి తొందరగా చేయమని అడగడం చాలా అవివేకం. ఇది నా personal అనుభవం, మరొక లెటర్లో వ్రాస్తాను. శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ

మీ


పెసల సుబ్బరామయ్య


4-7-05న శ్రీమతి లక్ష్మక్కకి: స్వామి ఎలా బలహీనతలు బయటకు తెప్పించి వాటిని తీసేస్తారో చెపుతూ

గొలగమూడి
04-07-2005


పూజ్య గురు బంధువు లక్ష్మక్క కు నమస్కారములు,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

శ్రీ స్వామివారు మనలోని బలహీనతలు బయటికి రప్పించేందుకు ఎలాంటి పరిస్థితులు ఏర్పరుస్తారు చూడండి. ఆ బలహీనత బయటపడనిదే మనకలాంటి బలహీనత ఉందని మనకు తెలియదు. దానిని పోగొట్టుకునే తీవ్ర ప్రయత్నం చేయము. శ్రీ సాయి మాస్టర్ నిలయం కట్టించి నాలోని ఎన్నో బలహీనతలు ఎలా తొలగిస్తున్నారో చూడండి. మొన్న 20 సంవత్సరాల ఎం.బీ.బీ.ఎస్ చదివే అమ్మాయి దీక్ష చేయాలంటే ఉండమన్నాను. ఆమె ప్రవర్తన నచ్చక ఖాళీ చేయమన్నాను. తప్పు చెప్పమన్నది చెప్పాను. ప్రమాణాలు చేస్తానన్నది. మాటకు మాట అరిచేసాను.

అసలు అరవడం ఎందుకు? మెల్లగా తప్పు చెప్పకుండానే ఖాళీ చేయి అంతే. మీ తప్పులు చెప్పేందుకు మేము లేము. మీకు 40 రోజులు ఉంచుతామని రాసి ఇవ్వలేదు అని మెల్లగా చెప్తే పోతుంది కదా.

**“వాక్ పౌరుష్యమేవచ అజ్ఞానం అన్నారు” గీతలో- నాకు పౌరుష వాక్యములు ఆడటం చెడ్డ అలవాటు. దానిని పోగొట్టాలని శ్రీ స్వామివారి తపన**.

ఈ శ్రీ సాయి నిలయం కట్టించి, ఆమె అందులోకి ఆమెను ప్రవేశపెట్టి నా చేత పరుష వాక్యములు అనిపించి, అది తప్పు అని నాకే తెలిపి - అలాంటి సన్నివేశాలు లో శ్రీ స్వామివారు ఎలా ప్రవర్తించారో గుర్తు చేసి- పౌరుష వాక్యములు భవిష్యత్తులో పలుకరాదు అనే నిర్ణయం చేయించారు. **అలాగే ప్రతి వారికి అలాంటి విషమ పరిస్థితులు కలిగిస్తారు. ఆ పరిస్థితులను మనం నేర్పరి అయిన నావికుని వలె ఉపయోగించుకుని మన లోపాలు సరిదిద్దుకోవాలి. మన లోపాలు ఏమిటో తెలియకుంటే కోటికంఠాలతో ఘోషిస్తాడు శ్రీ స్వామి.** శ్రీ స్వామి వారివలే చక్కగా ఆత్మలో బోధ చేయగల వారెవరు లేరని నా నమ్మకం. శ్రీస్వామి వారి కృప ఎప్పుడు సదా మనందరికీ ఉండాలనిప్రార్థిస్తూ.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సత్యనారాయణ గారికి ఆధ్యాత్మిక అనుభవం పొందటానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా అని చురక వేసిన వైనం

గొలగమూడి

Hello సత్యనారాయణ గారు!

ఏమైనా  చదవటం మొదలు పెట్టావా ? లేక వీళ్లకు తెలియదు, ఏదో కోతలని మానేశావా? **మన sincerity హృదయపూర్వకమైనదని లెటర్ ద్వారా  కాదు నీ ఆచరణ ద్వారా ఋజువు చేసుకో. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఆ సత్యం తెలుసుకోవాలని ఉందన్నావుగా మరి**. ముందు జాగ్రత్తగా ఏది నిజం, మతం ఎందుకు, విజ్ఞాన వీచికలు, సాయిలీలామృతం, గురుచరిత్ర, శ్రీ స్వామివారి **చరిత్రలు దీక్షగా అర్ధ ఆకలితోనే పారాయణ చేయాలి. దీక్షా కాలంలో ఎవ్వరితోనూ తగాదాలు, జోకులు, సినిమాలు, అమ్మాయిల కబుర్లు పనికి రావు. ఎప్పుడూ అర్ధ కడుపు నిండగానే లేయాలి. నీవు ఆధ్యాత్మిక విద్య కోరుతున్నావు. కనుక విద్యార్థికి చెప్పబడ్డ నియమాలు పాటించాలి.**

**(1) మితాహారం (2) జీర్ణ వస్త్రం (3) కాక దృష్టి (4) బక ధ్యానం**

**ఈ నియమాలు పాటించకుండా నీకు పుస్తకంలో చెప్పబడ్డ సత్యం హృదయగతం కాదు.  దిల్ కే బాత్ కావాలి.  దిమాక్ కే  బాత్ కాదు. నిత్యం నియమం తప్పకుండా పెట్టుకున్న కాలాని కంటే ముందే (ఐదు నిమిషాలు) వచ్చి ప్రశాంత చిత్తముతో మాష్టారి పటం ముందు కూర్చోవాలి.  విశ్వాసంతో వారు తప్పక సందేహనివృత్తి చేసి శుభ్రమార్గాన నడుపుతారనే**

**విశ్వాసముండాలి.** విశ్వాసం లేకుండా సంశయ హృదయుడవై కూర్చున్నా ప్రయోజనం లేదు.

ఏకలవ్యుడు కేవలం విశ్వాసం వలననే అర్జునున్ని మించిన విలుకాడయ్యాడు. తన ఎదుట ఉన్నది మట్టి బొమ్మ అని ఎప్పుడూ కలలో కూడా పొరపాటున గూడ అనుకోలేదు. అందుకే శబ్దవేది బాణ ప్రయోగం మంత్రపూర్వకంగా నేర్చుకున్నాడు.

నీకూ అలాంటి విశ్వాసముంటే శ్రీ మాస్టారి పటమే ఆయన అంతటా ఎలా ఉన్నాడో అనుభవపూర్వకంగా బోధిస్తారు.



**నీవు విద్యార్థి ధర్మాలు, నియమాలు పాటించకుండా, నిష్ట, సబూరీలు సమర్పించకుండా అంత గొప్ప సత్యం నీకు ప్రాక్టికల్ గా అనుభవం కావాలంటే ఇది తొలి పాఠం. ఈ తొలి పాఠానికే ఎంత త్యాగముండాలో చూడు. నిష్ఠ కుదరాలంటే సబూరి ఉండాలి. సబూరి అంటే ఓర్పు. ఏమిటి ఓర్చుకునేది. నీవు సమర్పించే కాలంలో నీ సొంత పనులు నష్టమౌతాయి. ఈ నష్టాన్ని ఓర్చుకోవాలి. ఇలా భల్లూకపు పట్టుదలతో బ్రహ్మచర్యం కాదు, అష్టవిధ బ్రహ్మచర్యంతో, కఠోర నియమపాలనతో కాక దృష్టితో సాగిచూడు. అంతటా ఆయన ఎలా ఉన్నారో తెలుపుతారు శ్రీ మాస్టారు.**


పె. సుబ్బరామ్మయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

27-8-05న శ్రీమతి లక్ష్మక్కకి: మాస్టారి అడుగు జాడలలో నడిచేందుకు తీవ్ర ప్రయత్నం చేయాలి

గొలగమూడి,
27-8-05




పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి చి||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. **శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ శ్రీ సాయీశుని మార్గములో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు. నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు ఆంగీకరిచరు.** వారేమి మనలను మితిమీరిన కష్టం చేయమనడం లేదు. మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు. **ప్రతి నిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు**. ఈ విషయంలో 2సం|| క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేదముంది. నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. **మంచినీళ్ళు త్రాగుతుంటే పంచ భూతాత్మ స్వరూపాయ నమః అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!**

మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. **శ్రీ స్వామి సర్వ సమర్థులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది.** ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచ నివ్వలేదు. అంతటి మహనీయునే చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో. ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ కట్టగలడా. భార్య వైద్యానికెట్లా? వచ్చే అతిథులనేమి చేయాలి. కులభ్రష్టుడని వెలివేయడం, తన

సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం. వారికే తప్పనివి మనకు తప్పవు గదా? **అంతయూ మన మంచికే.**

**పె.సుబ్బరామయ్య.**

*********** సద్గురు దేవా శరణం శరణం *********

[02-08-2005న సాయి కి: మాధవదాసు గారి తీవ్ర ప్రయత్నం - గురుభక్తి.]

గొలగమూడి
02-08-05

Dear Sai,

నిన్న శరణాగతిని గూర్చి శ్రీరమణమహర్షి గారి వాక్యం వ్రాసాను. ఇందులో శ్రీమాధవదాసుగారి ఆచరణ ఎంతగొప్పగా ఉందో గమనించాలి. శ్రీమాధవదాసు గారు మరియు వారి గురువుగారు యమునానదీ తీరాన ఘోరారణ్యములో పోతున్నారు. గురువుగారు నడవలేనప్పుడు శ్రీమాధవదాసుగారు వారిని తన భుజాన ఎత్తుకుని నడిచిపోతున్నాడు. ఒక చోట గురువుగారు తనకు దాహం అధికంగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి తాగేందుకు నీరు తెమ్మని మాధవదాసును అడుగుతాడు. అప్పుడు మాధవదాసుగారి స్థానంలో నేను ఉంటే - ఓ గురువుగారు ఈ ఘోరారణ్యములో నీరు ఎక్కడుందో తెలియదు. నా కాళ్లకు చెప్పులు లేవు. కనుక దయచేసి కొంతసేపు ఓపిక పట్టండి. ప్రక్క గ్రామానికి చేరి తాగుదాము. నా పైన ఎక్కండి మోసుకుపోతాను, అని సలహా ఇచ్చే వాడిని. కానీ మాధవదాసు గురువుగారి మాటకు ఎదురుచెప్పని ఉత్తమ శిష్యుడు. వెంటనే చెంబు తీసుకుని నీటికొరకు ఆ ఘోరారణ్యములో వెతుకుతూ వెళుతాడు. నీటి కొరకు వెతికి వెతికి వేసారి దారి తప్పి చాలా తీవ్రంగా బాధపడుతున్నాడు. అలాంటప్పుడు తన గురువు గారు హంసరూపములో

ఆకాశమున వచ్చి మాదవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి. హంసలు మనుష్యభాషను అర్ధం చేసుకుని మనుష్యభాషలో మాట్లాడుతాయి. **ఇదంతా మాధవదాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటికొరకు ప్రయత్నము కాదు తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డం తిరిగి ఉండేదే.** ఈ కథను చదివి వినిపించు కోవడం ద్వారా శ్రీవెంకయ్యస్వామి వారు మనకు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలా అనేదాన్ని బోధిస్తున్నారు. ఈ బోధను జన్మ సంస్కారముగల రోశిరెడ్డి ఆచరించి చూపారు. తనకు కళ్ళు కనపడని చివరి దశలోకూడా ఆహారం తీసుకోనందున బలహీనంగా చాలా బలహీనంగా ఉండే దశలో కూడా శ్రీస్వామివారి ఆజ్ఞమేరకు నిత్యం బిక్ష చేయడమనే కార్యం నెరవేర్చాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. గనుకనే భిక్షాటయానికి స్వల్పంగా చూపువచ్చి కొండంత బలంవచ్చేది. దీక్షనుంచి ఆశ్రమం చేరగానే చూపుపోయి బలంపోయి పడుకునేవాడు. అదే గురుమహిమ. **కనుక గురువుగారి ఆజ్ఞను పాటించి తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం. మిగిలినదంతా వారి దయ.** శ్రీస్వామివారి కృప సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ,


మీ

పె. సుబ్బరామయ్య.


**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | | |
|---|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 | రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 | రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 | రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 | రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 | రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 | రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 | రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 | రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 | రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 | రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామిజీ దివ్యచరితము | 12 | రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 | రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 | రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 | రూ॥ |
| 16 | శ్రీ యత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 | రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 | రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 | రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 | రూ॥ |
| 20 | శ్రీ నాంచల్లిబాబా గారి దివ్యలీలలు | 7 | రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి అరతులు | 5 | రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 | రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని సత్య సత్యాలు
4. నమ్మనివారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టే కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర